# ఉద్యమమే ఊపిరిగా ఆర్గనైజేషన్ ప్రాణంగా నమ్మిన ఏలూరి రవి

**• దమ్మున్న దళిత ఉద్యమ నేత ఏలూరి రవి**

**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 4:** రామన్నపేట మండలం మునిపంపుల గ్రామానికి చెందిన ఏలూరి రవి పేరు రామన్నపేట మండలం వలిగొండ చిట్యాల పరిసర ప్రాంతాల్లో ఏబీవీపీ రవిగా పేరుగాంచిన గొప్ప వ్యక్తి. 1995లో ఉమ్మడి నల్గొండ జిల్లా ఏబీవీపీ బాగ్ అధ్యక్షులు రామ్మోహన్ అధ్యక్షతన ఏబీవీపీ కార్యకర్తగా రామన్నపేట మండలం నుంచి ఎన్నిక అయినారు నాటి నుంచి నేటి వరకు ఒక చేత ఏబీవీపీ జెండా మరొక చేత తెలంగాణ ఉద్యమకారుల జెండా తన జీవితమే ఒక చరిత్రగా మలుచుకున్న గొప్ప దళిత నేత ఏలూరి రవి. దళిత నియోజకవర్గం లో అగ్రవర్ణాలకు ఇచ్చినంత ప్రాధాన్యం నిజమైన దళిత నాయకులకు ఇస్తే నేడు ఆర్థికంగా ముందుకు సాగేవారు. 1995 ప్రాంతంలో రామన్నపేట చిట్యాల వలిగొండ విద్యార్థులకు కళాశాలలో కచ్చితంగా జైనింగ్ అవకాశం కల్పించాలని జైనింగ్ అవకాశం రానివారికి కాలేజీలో సీట్లు పెంచాలని పెద్ద ఎత్తున ఏబీవీపీ ఆర్గనైజేషన్లో ఉద్యమాలు చేసినాడు. అమ్మనబోలు నుంచి రామన్నపేట వరకు కక్కిరేణి నుంచి రామన్నపేట వరకు బోనగిరి నుంచి రామన్నపేట వరకు నార్కట్పల్లి నుంచి రామన్నపేట వరకు విద్యార్థులకు ఫ్రీ బస్సు ఇవ్వాలని పోరాటం చేసి విద్యార్థులకు న్యాయం చేసినారు. విద్యార్థులకు స్కాలర్షిప్ సమయానికి అందించాలని కలెక్టరేట్ ముందు కాలేజీల ముందు విద్యార్థుల తరపున ఉద్యమాలు చేసినారు. రామన్నపేటలో డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేయాలని ఏబీవీపీ ఆర్గనైజేషన్ తరపున పెద్ద ఎత్తున ఉద్యమాలు చేసినారు. 2001 - 2003 ప్రాంతంలోఈ ప్రాంత ముద్దుబిడ్డ ఆయన ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ జడ్పీ జిల్లా పరిషత్ చైర్మన్ వేమవరం రత్నాకర్ రామన్నపేట ప్రాంతంలో డిగ్రీ కళాశాలలో సీట్లు పెంచాలని 25 వేల రూపాయలతో డిడి కడితే ఏబీవీపీ తరఫున పోరాటం చేసి డిగ్రీ కళాశాలలో సీట్ల పెంపుకు కృషి చేసినారు. అనంతరం ఏబీవీపీ ఆర్గనైజేషన్ శిక్షణ తరగతులు నిర్వహిస్తూ ఆర్గనైజేషన్ తరపున మండలంలో జిల్లా కేంద్రంలో శిక్షణ తరగతులకు హాజరై సెమినార్లు నిర్వహించేవారు గ్రామంలో మండలంలో ఏబీవీపీ ఆర్గనైజేషన్ తరపున వాలీబాల్ కబడ్డీ పోటీ కార్యక్రమాల్లో పాల్గొని ఆర్గనైజేషన్ పేరు మారుమోగించినారు. అనంతరం కుటుంబ పోషణ కోసం కుట్టు మిషన్ నేర్చుకుని కుట్టు మిషన్ తో తన కుటుంబాన్ని ముందుకు సాగిస్తూ మరో చేత తన కుటుంబాన్ని పోషించుకుంటూ మరో చేత ఉద్యమాన్ని నడిపిస్తూ ముందుకు సాగినారు. మునిపంపుల గ్రామంలో బిజెపి పార్టీని బలోపేతం చేయడంలో ముందు వరుసలో ఉన్నారు గ్రామంలో బిజెపి పార్టీ నుంచి ఉపసర్పంచ్ నుంచి సర్పంచి ఎంపీటీసీ వంటి పెద్ద పదవులను గెలిపించడంలో క్రియాశీలక పాత్ర పోషించినారు. 2008 సంవత్సరంలో ఆయన యొక్క సేవలను గుర్తించి సాక్షర భారత్ మండల అధ్యక్షునిగా 2010 వరకు కొనసాగినారు. ఒక ఉద్యమ నేతగా తెలంగాణ ఏర్పాటు కోసం రామన్నపేట ప్రాంతంలో ఏబీవీపీ తరఫున క్రియాశీలకంగా పోరాటం చేసి తెలంగాణ ఉద్యమకారుల తరఫున రామన్నపేట జేఏసీ తరఫున ఏ పిలుపు కార్యక్రమం ఇచ్చిన తన సహచరుడైన ఏలూరి కుమారస్వామి ఏబీవీపీ ఆర్గనైజేషన్ బిజెపి అనుబంధ సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేసినారు తెలంగాణ ఉద్యమం కోసం తన కుట్టు మిషన్ సైతం వదులుకొని 40 రోజులు పల్లె పల్లె నా పాదయాత్రలు ధూమ్ దాం కార్యక్రమాలుపల్లె పల్లె నా సైకిల్ యాత్రలు వంట వార్పు కార్యక్రమాలు రైలు రోకో కార్యక్రమాలు జేఏసీ ఇచ్చిన ప్రతి కార్యక్రమానికి ముందుండి పోరాటం చేసినారు ఒకానొక సమయంలో రామన్నపేట లో ఉన్న బిఎస్ఎన్ఎల్ టవర్ ను ఎక్కి తెలంగాణ ఉద్యమం కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాటం చేయాలని నిర్ణయించుకున్నారు. 2010 సంవత్సరంలో రామన్నపేట మండల బిజెపి ప్రధాన కార్యదర్శిగా ఉంటూ రామన్నపేట మండల అధ్యక్షుడు పోటీ కోసం తీవ్రమైన ప్రయత్నం చేసి పార్టీ కోరిక మేరకు అధ్యక్ష పదవి నీ తృణప్రాయంగా వదులుకున్నారు. అనంతరం తెలంగాణ వచ్చిన తర్వాత తెలంగాణ ఉద్యమకారులను వచ్చిన ప్రభుత్వం ఇది ఉద్యమ తెలంగాణ కాదు బంగారు తెలంగాణ అని ఉద్యమకారులకు తీవ్రమైన అన్యాయం చేసింది. కుటుంబ సభ్యులు కోరిక మేరకు వివిధ రకాల సామాజిక కార్యక్రమాలు చేసుకుంటూ మునిపంపుల గ్రామ విద్యా కమిటీ చైర్మన్గా ఉత్తమ సేవలు అందించారు. 2018 ప్రాంతంలో స్వేరో జిల్లా ఉపాధ్యక్షునిగా ఎన్నికై విద్యార్థులు సీట్ల పెంపు కోసం గురుకుల పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడం నాణ్యమైన విద్య అందించాలని తల్లిదండ్రుల ఫోరం నుంచి ఆర్ సి ఓ నుంచి జెసి దాకా ప్రిన్సిపాల్ సెక్రటరీ దాకా తల్లిదండ్రుల ఫోరం తరఫున పోరాటం చేసినారు . తల్లిదండ్రుల ఫోరం నుంచి ఉమ్మడి నల్గొండ జిల్లా కబడ్డీ కెప్టెన్గా కొనసాగుతూ కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి చేత ప్రశంసన పత్రం అందుకున్నారు. పేరుకే దళిత నియోజకవర్గం అయినా ఇన్ని సంవత్సరాలలో పార్టీలకు సంబంధం లేకుండా పార్టీల సంబంధం ఉన్న ఒక్క దళిత నాయకుని కూడా ఈ ప్రాంతంలో గుర్తించకపోవడం దురదృష్టకరం. నాటి నుంచి నేటి వరకు ఒక బీజేపీ కార్యకర్తగా కొనసాగుతూ పార్టీ ఏ కార్యక్రమాం ఇచ్చిన ముందుకు కొనసాగుతున్నారు. రామన్నపేటలో తెలంగాణ ఉద్యమకారునిగా కొనసాగుతూ రామన్నపేట నియోజకవర్గ సాధన సమితి కార్యక్రమాలలో బిజెపి పార్టీ తరఫున క్రియాశీలక పాత్ర పోషిస్తూ ఒక ఉద్యమకారునిగా తన యొక్క గొంతును భవిష్యత్తు తరాల కోసం తన ప్రాణం ఉన్నంతవరకు వినిపించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఒక గొప్ప దళిత నేత ఏలూరి రవి. ఒక విద్యార్థి సంఘం నాయకుడి నుంచి ఒక క్రమశిక్షణ కలిగిన బిజెపి పార్టీ కార్యకర్తగా కొనసాగుతూ తెలంగాణ ఉద్యమకారునిగా కొనసాగుతూ దళిత సామాజిక వర్గంలో ఉన్న గొప్ప నేత ఏలూరు రవి అతని యొక్కపోరాటంచూసి దళిత సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.



## గ్రామపంచాయతీ సిబ్బందికి నిత్యవసర సరుకులు బట్టలు అందించిన అంబటి ఉపేంద్రమ్మ రవీందర్ రెడ్డి సర్పంచ్ సిరిపురం





**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 4:** రామన్నపేట మండలం సిరిపురం గ్రామ సర్పంచ్ అంబటి ఉపేంద్రమ్మ రవీందర్ రెడ్డి గ్రామపంచాయతీ సిబ్బందికి నిత్యవసర సరుకులు దుస్తులు అందించినారుఅనంతరం మాట్లాడుతూ గ్రామంలో పారిశుద్ధ్య కార్మికుల యొక్క సేవలు మరువలేనివని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మూడు దుడ్ల. అనుష రమేష్ వార్డు మెంబర్స్ కట్ట భాను శ్రీ సతీష్ రెడ్డి పడాల లక్ష్మి జల్ల సూర్య కళ కంకాల అర్చన సంగిశెట్టి మహేష్ గాదె యాదగిరి పున్న వెంకటేష్ పంచాయతీ సెక్రెటరీ జ్యోతి గ్రామపంచాయతీ సిబ్బంది తుంగ. యాదగిరి కంకల .హరీష్ తదితరులు పాల్గొన్నారు

## మండలంలో ఇంకా పూర్తి కాని ధాన్యం కొనుగోళ్ళు....



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 4;** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల పరిధిలోని గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వడ్లు పోసి 2 నెలలు గడుస్తున్నప్పటికీ ఇప్పటికీ 51 శాతం మాత్రమే కొనుగోళ్ళు జరిగాయి. ఇంకా 49 శాతం ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కాంటా వేయడానికి సిద్ధంగా ఉన్నాయి. మండలంలోని గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సరిపడా లారీలను పంపడంలో కూడా లారీల పంపిణీ కాంట్రాక్టర్లు పక్షపాత వైఖరి చూపిస్తూ, ధాన్యం రవాణాకు సరిపడా లారీలను పంపడం లేదని, తద్వారా కాంటా వేసిన ధాన్యం రవాణాలో ఆలస్యం అవుతుందని, ధాన్యం కొనుగోళ్ళు వేగవంతంగా జరగడం లేదని మండలంలోని రైతులు వాపోతున్నారు. ఖరీఫ్ సీజన్ మొదలు అవుతున్నప్పటికీ ఇంకా ధాన్యం కొనుగోళ్ళు పూర్తి కాకపోవడం రైతులను తీవ్రంగా కలచివేస్తుంది. ఈ విషయంపై సంబంధిత అధికారులు దృష్టి సారించి ధాన్యం కొనుగోళ్ళను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని మండలంలోని రైతులు కోరుతున్నారు.

## పవన్ కళ్యాణ్ తెలంగాణలోని ఆటలు సాగవు

**• ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న**

**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 4;** సినీ నటుడు మెగాస్టార్ చిరంజీవి కుటుంబం అంటే ఇప్పటికీ తెలంగాణలో గౌరవం ఉందని కానీ పవన్ కళ్యాణ్ సినిమాలో డైలాగులు వేసినట్టు నిజజీవితంలో పనికి రావని సినీ నటుడుగా జనసేన పార్టీని స్థాపించి గత కొన్ని సంవత్సరాలుగా ఉనికిని కోల్పోయి పొర్లు దండాలు పెట్టి కోదండడం తీసినప్పటికీ ఒక్క సీటుకే పరిమితమైన మీరు నేడు మీరు పుట్టి పెరిగిన ఆంధ్రప్రదేశ్లోని పిఠాపురం నియోజకవర్గంలో అష్ట కష్టాలు పడి నప్పటికి చంద్రబాబు నాయుడు అండతో గెలిచి ఆయన ఆశీస్సులతో ఉప ముఖ్యమంత్రి పదవిలో ఉండి విమర్శించడం సరికాదని ఎంత ఎదిగినా ఒదిగినట్లు ఉండాలని మీ నాయకుడిని చూసి నేర్చుకోవాలని హితబోధ చేశారు మీ నియోజకవర్గ ప్రజలు మీరు ఈరోజు వరకు పిఠాపురం రాలేదని అక్కడ ఏమాత్రం అభివృద్ధి చేయలేదని అక్కడ ప్రజలు ఆవేదనతో ఆవేశంతో ఉన్నారని మీ నియోజకవర్గాన్ని పట్టించుకోలేని మీరు తెలంగాణపై విమర్శల ప్రజాస్వామ్య దేశంలో స్వేచ్ఛగా ఎక్కడైనా తిరగ వచ్చు పోటీ చేయవచ్చు కానీ తెలంగాణ ఏర్పడినందుకు బాధతో 11 రోజులు పస్తులు ఉన్నానని కోనసీమ కొబ్బరి చెట్లకు తెలంగాణ దిష్టి తగిలిందని అక్కసు వెళ్ళగక్కిన మీరు తెలంగాణ ఆత్మగౌరవాన్ని అస్తిత్వాన్ని తెలంగాణ ప్రజల మనోభావాన్ని దెబ్బతీసి తెలంగాణ పై అవాకులు చివాకులు చేస్తే తెలంగాణ ప్రజలు క్షమించరని గతాన్ని మరచిపోయి తెలంగాణపై విమర్శలు చేసి మీరు తెలంగాణలో పోటీ చేస్తారా తెలంగాణ నుండి గత 12 సంవత్సరాల క్రితం విడిపోయిన రెండు రాష్ట్రాలు సోదర భావంతో జీవిస్తున్న ఇరు రాష్ట్రాల మధ్య చిచ్చు పెడుతున్న పవన్ కళ్యాణ్ నీకు మతిభ్రమించిందా తెలంగాణ నుండి ఆంధ్రకు తరిమికొట్టిన తెలంగాణ ప్రజలను తెలంగాణ ఉద్యమకారులను మర్చి పోయారా తెలంగాణలో 1969 నుంచి 2014 వరకు పోరాడి అమరులైన కుటుంబాలు తెలంగాణ ఉద్యమకారులు తెలంగాణలో కబ్జాలు చేసిన మీ ఎస్టేట్లో తెలంగాణ ఉద్యమకారుల జెండాలు పాతదామని ఇక తెలంగాణపై విమర్శలు చేస్తే తస్మాత్ జాగ్రత్త అని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు.అంజన్న పత్రికా ప్రకటనలో తెలిపినారు




## రసాభాసగా పాలక మండలి సమావేశం

**మీడియాను కౌన్సిల్ సమావేశంలోకి అనుమతించకపోవడంతో నిరసించిన సిపిఐ, బిఆర్ఎస్ కౌన్సిలర్లు**



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జూన్ 4:** రసభాసగా సాగిన పాలకమండలి సమావేశం. గురువారం పురపాలక సంఘ కార్యాలయం సమావేశం మందిరంలో జరిగిన పాలకమల్లి సమావేశం రసభాసగా సాగింది. 59 కోట్ల నిధుల, పనులపై అధికార పక్షాన్ని నిలదీసిన సిపిఐ బిఆర్ఎస్, కౌన్సిలర్లుబిఆర్ఎస్, సిపిఐ కౌన్సిలర్లతో శృతి కలిపి అధికార పక్షాన్ని అధికారులను నిలదీసిన ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు. సిపిఐ పురపాలక సంఘ ఫ్లోర్ లీడర్ అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ కొత్త కూరగాయల మార్కెట్ ను వినియోగంలోకి తేవాలని ఓసి క్లబ్ ను స్వాధీనం చేసుకోవాలని శ్రీ రాముని కళ్యాణం రోడ్డుపై జరిగే పద్ధతిని ఎండగట్టిన, పూస పెల్లి రోడ్డు పత్తిపాక రోడ్డు ఏ క్యాబిన్ రోడ్ నిర్మించాలని నిలదీశారు. 18 ,25 వార్డుల్లో సమస్యలపై అధికారులను నిలదీసిన 18 వ వార్డు కౌన్సిలర్ రేశపల్లి నవీన్ 25వ వార్డ్ కౌన్సిలర్ నర్రా సంధ్య శ్రావణ్ అనగానే పెద్ద ఎత్తున నిరసన తెలిపారు ఏ వార్డులో 50 లక్షల నిధులతో వర్కులు జరుగుతున్నయో చెప్పాలని అధికార పక్షాన్ని అధికారులను నిలదీశారు. అదేవిధంగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలోకి మీడియాను అనుమతించకపోవడంతో పెద్ద ఎత్తున సిపిఐ బిఆర్ఎస్ కౌన్సిలర్లు పోడియం దగ్గరికి వచ్చి అధికారులను ప్రజా ప్రతినిధులను నిలదీశారు సమావేశంలోకి మీడియాను అనుమతించాలని డిమాండ్ చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీంద్రరావు బిఆర్ఎస్ సీపీఐ కౌన్సిలర్లతో కలిసి సమస్యలన్నీ పరిష్కరించాలని వార్డుకు నిధులు కేటాయించాలని అభివృద్ధి పనులు చేపట్టాలని శృతి కలిపారు. సమీకృత కూరగాయల మార్కెట్ ను మూడుసార్లు ఓపెనింగ్ చేసి ఇంతవరకు వినియోగంలోకి తీసుకురాకపోవడం బాధాకరమన్నారు గాంధీ పార్క్ ను విడుదల చేసి అన్ని విధాలుగా ఉపయోగించుకునే విధంగా చూడాలన్నారు ముఖ్యంగా ఓసి క్లబ్ ను కబ్జా కాకుండా చూసి ప్రభుత్వం మున్సిపాలిటీ అధికారులు స్వాధీనం చేసుకుని బహుళ ప్రయోజనాలకు ఉపయోగించాలని డిమాండ్ చేశారు. రాముని కళ్యాణం రోడ్డుపైనే జరుగుతున్నా కూడా అధికారులు పట్టించుకోవడంలేదని తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పత్తిపాక రోడ్డును



వెంటనే నిర్మించాలన్నారు 36వ వార్డులోని ఏ క్యాబిన్ రూట్ ప్రధానంగా ఉందని దాన్ని వెంటనే నిధులు కేటాయించి రోడ్డు నిర్మించాలన్నారు. కంకర బోర్డ్ పెద్ద రోడ్డును వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నిధులు కేటాయించి వెంటనే కంకర బోర్డ్ లోని మిషన్ భగీరథ ట్యాంకును ప్రారంభించి నీళ్లు అందించాలన్నారు. 18వ వార్డు కౌన్సిలర్ రేశపల్లి నవీన్ మాట్లాడుతూ వార్డులోని స్మశాన వాటికలు అభివృద్ధి చేయాలని నిధులు కేటాయించాలని రూ.. 50 లక్షలతో సిసి రోడ్లు సిసి డ్రైనేజీలు నిర్మించాలని వార్డులో ఉన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 25వ వార్డు కౌన్సిలర్ నర్రా సంధ్యా శ్రావణ్ మాట్లాడుతూ జగన్ కాలనీలోని బావిని స్క్రీనింగ్ చేసి వార్డులో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించాలి మంచినీటి సమస్య లేకుండా చూడాలని రూ.. 50 లక్షలు వార్డుకు నిధులు కేటాయించి వెంటనే పనులు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో చైర్ పర్సన్ గుగులోత్ జ్యోతి, వైస్ చైర్మన్ సుర్నపు సోమయ్య, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

